# ఆత్మజ్ఞానము



భమిడిపాటి బాలాత్రిపురసుందరి

# విషయసూచిక


1. ఆత్మతత్త్వము .......................... 15
2. ఆత్మనిజరూపము ...................... 20
3. ఆత్మశక్తి ............................... 26
4. అహంకారము-మమకారము ......... 29
5. అంతఃకరణ లక్షణాలు.................. 32
6. ఎక్కడినుంచో అక్కడికే ................ 35
7. కర్మలు-ఫలితము...................... 37
8. కర్మలు-జన్మలు ........................ 39
9. కామక్రోధలోభాలు...................... 41
10. కీడువెంట మేలు ...................... 44
11. కోరికలే దుఃఖాలు .................... 47
12. గురువే మార్గదర్శి .................... 49
13. జ్ఞానమే ప్రధానము .................. 52
14. జ్ఞానోపాసన ........................... 55
15. చిత్తమే శత్రువు ....................... 58
16. జీవనరథము-సారథి ................ 60
17. పరమాత్మ సత్యము .................. 62
18. ప్రకృతి-పురుషుడు .................. 64
19. పెట్టుబడినుంచే జన్మ.................. 72
20. బ్రహ్మచర్యధర్మాలు .................... 74
21. బ్రహ్మపదము .......................... 76
22. భక్తిసంస్కారము....................... 78
23. భక్తితోనే మోక్షము .................... 80
24. భక్తితన్మయత్వము.................... 83
25. భక్తిభావము ........................... 85
26. భక్తిబంధము .......................... 88
27. భక్తిమార్గము .......................... 90
28. భక్తిరూపము .......................... 93
29. భక్తిరుచి ............................... 95
30. భక్తిపారవశ్యము ...................... 98
31. భగవంతుడే ఆశ్రయము ........... 104
32. భగవంతుడు ఒక్కడే ................ 106
33. భగవంతుడే తోడు ................. 109
34. భగవంతుడికి ఇష్టుడు ............. 111
35. భగవద్భక్తి బాల్యంనుంచే........... 114
36. భగవంతుడే ప్రేరణ ................ 116
37. భగవంతుడు-నమ్మకము . ........ 118
38. భగవంతుడు-రూపాలు ............ 121
39. మనిషిస్వభావము .................. 127
40. మమకారము దుఃఖము ............ 130
41. మూడు ఋణాలు .................. 132
42. మోక్షానికి మార్గము ............... 135
43. తారకము-మారకము .............. 137
44. తృణీకారభావము .................. 139
45. ధర్మము మార్గాలు ................ 142
46. దేహము-జీవుడు .................. 145
47. దేహము-గేహము .................. 150
48. నగ్నసత్యము ....................... 154
49. నడవడిక-ఆలోచన................ 157
50. నామకథామృతాలు ................ 159
51. నారు నీరు భగవంతుడే............ 162
52. వర్ణధర్మాలు ........................ 165
53. వస్తుసంయోగము .................. 168
54. వానప్రస్థధర్మాలు .................. 170
55. విధి బలీయము.................... 173
56. వివేకుల లక్షణము................. 176
57. వెంటవచ్చేది పుణ్యము ............. 178
58. వైరభావంతో భక్తి .................. 181
59. శరీర రహస్యము .................. 184
60. శరీరమే సాధనము ................ 188
61. సంసారమే అరణ్యము............. 193
62. సంధివందనము .................... 198
63. సంయోగము-వియోగము ......... 201
64. సన్న్యాసధర్మాలు.................... 204
65. స్నేహసంభాషణ .................... 210
66. క్షమాగుణము ...................... 212

# ఆత్మతత్త్వము

పరబ్రహ్మ స్వరూపమైన ఆత్మకి జననమరణరూపము ఉండకూడదు అనుకుంటే జ్ఞానవైరాగ్యాల్ని ప్రసాదించే భక్తిభావాన్ని కలిగి ఉండాలి.

భగవంతుడి కథల్ని తరచుగా వినడంవల్ల భక్తిభావం కలుగుతుంది. భక్తి, శ్రద్ధ, వాటి యందు గౌరవం ఉండి ప్రతి రోజూ భగవంతుడి గురించిన కథలు వినేవాళ్లు జ్ఞానవైరాగ్యాల్ని అతి తొందరలో పొందుతారు.

భక్తిభావం కలిగిన భక్తులు భగవంతుడిని కీర్తించడంలోను, వినడంలోను మునిగి ఉంటారు.

సాధువులు అందరూ కూర్చుని మాట్లాడుకునేప్పుడు ఎప్పుడూ భగవంతుడిని గురించిన మాటలే మాట్లాడుకుంటారు.

భగవంతుడిని గురించిన కథలు వినేవాళ్లకి ఆకలి, దాహము ఉండదు. భయం, మోహం, శోకం వాళ్ల దరిదాపులకి కూడా రావు.

**శబ్దబ్రహ్మణి దుష్పారే చరంత ఉరువిస్తరే।**
**మంత్రలింగైర్వ్యవచ్ఛిన్నం భజంతో న విదుః పరమ్॥**

వేదవాఙ్మయం అపారమైంది, విస్తృతమైంది. అదే విధంగా కర్మకాండ కూడా విస్తారమైంది. వేదమంత్రాల్లో చెప్పినట్టు ప్రజలు వజ్రహస్తుడు ఇంద్రుడని, పాశహస్తుడు వరుణుడని అనుకుంటూ దేవతా రూపాల్లో ఉన్న వాళ్లని పూజిస్తారు.

ఆ పూజలు వాళ్లవరకే పరిమితమవుతాయి గాని పరమాత్మ ఎవరో వాళ్లు తెలుసుకోలేరు.

ఎప్పుడూ భగవంతుడి గురించి పరితపించేవాళ్లు ఉంటే వాళ్లని భగవంతుడే అనుగ్రహిస్తాడు. భగవంతుడి దయకి పాత్రుడైన వాళ్లకి వైదిక కర్మల్లో కల ఆసక్తి దానంతట అదే తగ్గిపోతుంది.

యజ్ఞాలు యాగాల మీద ఉండే ఆసక్తిని కూడా విడిచిపెట్టాలి. ఇవి వినడానికి చూడడానికి బాగానే ఉంటాయి. కాని మోక్షానికి ఉపయోగపడవు.

# ఆత్మనిజరూపము

జన్మను పొంది విశాలమైన ఈ ప్రపంచంలోకి అడుగుపెట్టడానికి ముందు జీవుడు గర్భస్థ నరకాన్ని అనుభవిస్తాడు.

అసలు జీవుడికి మనిషిగా జన్మించి బయటకి రావడానికి ఎన్ని అవస్థలు ఉంటాయో తెలుసుకోవడమే ఆత్మయొక్క నిజరూప జ్ఞానం.

**కర్మణా దైవనేత్రేణ జంతుర్దేహోపపత్తయే ।**
**స్త్రియాః ప్రవిష్ట ఉదరం పుంసో రేతఃకణాశ్రయః॥**

జీవుడు మానవజన్మ ఎత్తడానికి ముందు పూర్వజన్మ సంస్కారాలని బట్టి భగవంతుడి ప్రేరణతో దేహాన్ని పొందడం కోసం పురుషుడి వీర్యకణం ద్వారా స్త్రీ గర్భంలో ప్రవేశిస్తాడు.

స్త్రీ శోణితంతో కలిసి ఒకరాత్రి మొత్తం స్త్రీ గర్భంలో అదే స్థితిలో ఉంటాడు. ఐదురోజుల్లో నీటిబుడగ రూపంలో ఉండి పదిరోజులకి రేగిపండులా గట్టిగా మారతాడు.

తరువాత పక్షిగుడ్డులా అండాకారాన్ని ధరిస్తాడు. ఒక నెల తరువాత దానికి శిరస్సు ఏర్పడుతుంది.

రెండునెలల్లో ఆ పిండానికి కాళ్లు చేతులు మొదలైన అంగాలు ఏర్పడతాయి.

మూడునెలల్లో గోళ్లు, వెంట్రుకలు, ఎముకలు, చర్మము, స్త్రీ పురుష గుర్తులు, ఇతర రంధ్రాలు ఏర్పడుతాయి.

నాలుగవనెల పూర్తయ్యే సమయానికి మాంసము మొదలైన సప్తధాతువులు మొదలవుతాయి. అయిదవనెలలో పిండానికి ఆకలి, దాహము కలుగుతాయి.

ఆరవనెల ముగిసేలోపు దాని చుట్టూ మావి చుట్టుకుంటుంది. దాన్నే ఆశ్రయంగా చేసుకుని గర్భానికి కుడివైపు తిరుగుతూ ఉంటుంది.

తల్లి తీసుకున్న ఆహారంతోనే పిండం పెరుగుతూ ఉంటుంది. సుకుమారంగా ఉండే ఆ పిండం క్రిమికీటకాల్ని పెంచే మలమూత్రాలలోనే ఉండడంవల్ల అవి ఆ పిండాన్ని తొలిచి బాధపెడతాయి. పిండం చాలా బాధలు పడుతూ ఉంటుంది.

# ఆత్మశక్తి

పరమాత్మను నమ్మితే ఆత్మకి ప్రశాంతత కలుగుతుంది. శరీర భోగాలవల్ల కలిగే సుఖానికీ, పరమాత్మ చింతనవల్ల కలిగే ప్రశాంతతకీ భూమికి ఆకాశానికి ఉన్నంత వ్యత్యాసం ఉంది.

శరీరభోగాలు మనిషిని నిర్వీర్యుణ్ణి చేసి శవప్రాయంగా మారుస్తాయి. శంకరాచార్యులవారు అంటారు...

**సుఖతః క్రియతే రామా భోగః పశ్చాద్దంతి శరీరే రోగః"**

భౌతికసుఖము ఎక్కువయితే శరీరం రోగాలకి నిలయం అవుతుంది.

భగవత్సుఖం ఎంత ఎక్కువయితే శరీరానికి తేజస్సు అంత పెరుగుతుంది. ఆత్మశక్తి ఎక్కువ అవుతుంది.

భగవద్గీతలో ఇంద్రియాలకి 'మాత్రాః' అని పేరు పెట్టబడింది.

**'మీయంతే అభివిషయాః'** అని నిర్వచనం.

పరిమితముగా వాడుకొనబడ తగినవి అని కూడా అర్థం. మాత్రల్ని వైద్యుడు అవసరమయిన వరకు ఇచ్చి వేసుకోమంటాడు.

వెంటనే రోగం తగ్గిపోవాలనుకుని ఎక్కువగా వేసుకుంటే 'నా చేతి మాత్ర వైకుంఠ యాత్ర' అవుతుంది.

చేసిన తప్పు తెలుసుకోలేక వైద్యుడి మీద యుద్ధానికి వెడతారు.

అలాగే ఇంద్రియాలు కూడా! వాటిని నియంత్రంచకపోతే కూడా అనారోగ్యం కలుగుతుంది.

ఇంద్రియాల్లో ముక్కు ఎందుకు? అంటే, శ్వాస తీసుకోడానికి. కాని, నశ్యం పీలిస్తే.. అది అడ్డుపడి శ్వాసే ఆగిపోవచ్చు.

మంచిమాటలు చెప్పుకోవడానికో, భగవంతుని లీలలు గురించి చెప్పుకోవడానికో ఇచ్చిన నోటిని ఎప్పుడూ తినడానికో తాగడానికో ఉపయోగిస్తే శరీరం రోగగ్రస్తమవుతుంది.

శరీరానందం కంటే గొప్పది మానసికానందం, దాని కంటే గొప్పది ఆత్మానందం.

# అహంకారము - మమకారము

అన్ని అనర్థాలకి కారణం భేదబుద్ధి. **సంశయాత్మా వినశ్యతి** అంది భగవద్గీత.

నమ్మనివాణ్ణి నమ్మించడం సాధ్యమవుతుందా? శంకరాచార్యులవారి ప్రశ్న.

**కంఠగతై రప్యసుభిః కస్యహ్యాత్మా నశక్యతే జేతుమ్** అంటే కంఠం వరకు వస్తున్న నీళ్లల్లో ప్రయాణం చేస్తున్నా కూడా మనసు ఎవరినీ నమ్మదు.

దానికి సమాధానం కూడా చూద్దాం...

**మూర్ఖస్య, శంకితస్య, విషాదినోవా కృతఘ్నమ్** అంటే మూర్ఖుడు, శంకించేవాడు, ఎప్పుడూ విషాదంలో ఉండేవాడు, చేసిన మేలు మరిచేవాడు వీళ్ల మనసుల్ని మార్చలేము.

భేదబుద్ధి ద్వారా కలిగేవి అహంకార మమకారాలు. మధువు అంటే తియ్యనైనది.

మనిషికి తియ్యనైనది అహంకారం.

సూదనుడు అంటే సంహరించినవాడు అని అర్థం. పరమాత్మకు మధుసూదనుడు అని పేరు. అహంకారాన్ని సంహరించిన మనిషి కూడా మహాత్ముడే. మధుసూదనుడు కూడా అవుతాడు.

బాగా వృద్ధుడయిన ఒక మహాతత్త్వవేత్త మరణ సమయంలో ఉన్నాడు.

శిష్యులు వచ్చి "మహానుభావా! మాకు మంచి సందేశాన్ని ఇచ్చి వెళ్లండి... మీరు చివరగా చెప్పినదాన్ని మా చివరి వరకు గుర్తు పెట్టుకుంటాము!" అన్నారు.

"నా జీవితమంతా ఉపదేశించడంలోనే గడిచిపోయింది. ఇంక దాన్ని మీరు మొదలుపెట్టండి!" అన్నాడు తత్త్వవేత్త.

"అలా కాదు స్వామీ ! మీ చివరి సందేశాన్ని మేము పదిల పరచుకుంటాము!" అన్నారు శిష్యులు.

తత్త్వవేత్త తన నోరు తెరిచి చూపించి "ఏమున్నాయిరా ?" అని అడిగాడు.

"స్వామీ! పళ్లు లేవు, నాలుక మాత్రమే ఉంది !" అన్నాడు శిష్యుడు.

అది విని తత్త్వవేత్త "పళ్లు ముందు వచ్చేయా...నాలుక ముందు వచ్చిందిరా?" అని అడిగాడు.

శిష్యుడు వెంటనే "స్వామీ! నాలుకే ముందు వచ్చింది!" అన్నాడు.

# అంతఃకరణ లక్షణాలు

ప్రతి మనిషికి ఒక అంతఃకరణం ఉంటుంది. దానిలో ఉండే చెడు లక్షణాలు మూడు. అవి మల, విక్షేప, ఆవరణలు.

మనిషి చేసిన పాపం కుళ్లిన పదార్థ రూపంలో అంతఃకరణం అనే అద్దానికి పేరుకుని ఉంటుంది.

అద్దంముందు నిలబడి చూసుకుంటే ముఖం కనిపించదు. అద్దాన్ని శుభ్రంగా తుడిచి చూస్తే స్పష్టంగా కనిపిస్తుంది.

అంతఃకరణంలో ఉన్న 'మల' అనే చెడు లక్షణాన్ని తుడవడానికి భక్తే సాధనం.

రెండవది 'విక్షేపం' అంటే చాంచల్యం. అద్దం ముందు నిలబడిన మనిషి ముఖాన్ని చూసుకుంటూ ఉండగా అద్దం కదులుతుంది. ప్రతిబింబం సరిగ్గా కనిపించదు.

గాలికంటే వేగంగా కదిలేది మనిషి మనస్సు. అనేక ప్రపంచ విషయాల మీదకి వెళ్లిపోతుంది!

చాంచల్యంతో జీవితం గడిపే మనిషి తన మనస్సుని స్మరణ, ధ్యానము, జపమువంటి వాటి మీద నిలపడం అలవాటు చెయ్యాలి.

మూడవది ఆవరణము. అంటే అజ్ఞానం. అద్దం మీద పలుచని తెర ఉంటుంది. ముఖం చూసుకుందామంటే కనిపించదు. ఆ తెరని తొలగించి చూస్తే స్పష్టంగా కనిపిస్తుంది.

అజ్ఞానం తొలగించుకోకపోతే ఆత్మదర్శనం కలుగదు. ఆత్మదర్శనం కలగాలంటే భగవంతుడిని గురించిన జ్ఞానం పొందాలి. అప్పుడే సాధ్యమవుతుంది.

ఒక గురువు దగ్గర ఒక శిష్యుడు ఉండేవాడు. భగవంతుడు అంతటా వ్యాపించి ఉన్నాడు, మనం చేసేవన్నీ చూస్తూనే ఉంటాడు అని నమ్మేవాడు. అతడంటే గురువుగారికి ఎక్కువ ఇష్టం.

అతణ్ణి గురువుగారు ఎక్కువగా ఇష్టపడతారు కనుక, మిగిలిన శిష్యులకి అతడంటే కోపం.

ఒకరోజు అతడు ఒక గదిలో కూర్చుని అనుష్ఠానం చేసుకుంటూ ఉన్నాడు. మిగిలిన శిష్యులు వాళ్ల పాదరక్షలన్నీ దండగా కట్టి గుమ్మం దగ్గర వేళ్లాడదీశారు.

# కర్మలు - జన్మలు

మానవుడు తనకు ఏ వస్తువు కావాలని కోరుకుంటాడో దాన్ని పొందడానికి ప్రయత్నించి సాధిస్తాడు. ప్రపంచంలో ఉండే అనేక వస్తువుల వెంట పడతాడు.

అన్ని వస్తువులలోకి ఉత్తమమైంది, విలువైంది పరమాత్మ ప్రాప్తి. అది తెలిసిన విజ్ఞులు మానవ జీవితాన్ని సఫలం చేసుకుంటారు.

"మాకు చాలా పనులున్నాయి. భగవంతుడిని స్మరించడం తప్ప వేరే పనులు లేవా" అంటారు కొందరు.

మనసులో ఈ పని ముఖ్యమైంది అని అనుకున్నప్పుడు ఆ పని చేసే తీరతారు కదా? భగవంతుడిని స్మరించడం కూడా అదే విధంగా అనుకోవచ్చు మరి!

వేదాల్లో మూడు విషయాలు ప్రధానంగా చెప్పబడ్డాయి.

మొదటిది కర్మకాండ, రెండవది ఉపాసకాండ, మూడవది జ్ఞానకాండ.

కర్మకాండ గురించి ప్రస్తావించుకుందాం.

వెనుకటి కర్మను అనుసరించి ఇప్పటి జన్మ వచ్చింది. ఇప్పుడు చేసుకునే కర్మను అనుసరించి వచ్చే జన్మ లభ్యమవుతుంది.

ఇది అందరికీ తెలిసిన విషయమే! ఎటువంటి పనుల్ని చేస్తే వచ్చే జన్మ మంచిదయి, భగవంతుని సేవలో గడుస్తుందో అటువంటి పనులు చేయడమే కర్మకాండ.

ఒకసారి ఒక పని చేశాక పొరపాటు జరిగింది అనుకుంటే కుదరదు. అప్పటికే అది భగవంతుడి దగ్గర నమోదవుతుంది. దాని ఫలితాన్ని అనుభవించే తీరాలి.

వచ్చే జన్మకు ఏం కోరుకోవాలని అనుకుంటున్నామో ఆ కోరికలు కూడా బహువచనంలోనే ఉంటాయి. అందము, ఐశ్వర్యము, ఆనందము ఈ భూమిమీద ఉన్న సుఖాలన్నీ కావాలని కోరుకుంటాము.

"ఈ చేత్తో ఇచ్చి, ఆ చేత్తో పొందు!" అనేది కర్మశాస్త్రం. మంచి పనులు చేసుకున్న వాళ్లకి ఇహ లోకంలోనూ, పర లోకంలోనూ కూడా అనేక సుఖాల్ని అనుభవించవచ్చు.

భౌతికమైన జీవితానికి క్షయ, పతన, స్వాతిశయ దోషాలు ఉంటాయి.

మంత్రి పదవికి వెళ్లిన వాడికి కూడా పదవీకాలం పూర్తయి క్షయ దోషం తప్పదు. పతనమూ తప్పదు.

# కోరికలే దుఃఖాలు

తత్త్వనిపుణుడు అంటే తత్త్వాన్ని బాగా తెలిసినవాడు అని అర్థం. అతడికి దేనిమీద కోరికలు ఉండవు. కోరిక అంటే ఏమిటో కూడ అతడికి తెలియదు.

ప్రయత్నంవల్లకాని, అదృష్టంవల్లగాని తనకు ఏది లభ్యమయిందో దాన్ని భగవంతుడి ప్రసాదంగానే భావిస్తాడు.

తన కర్తవ్యాన్ని తాను నిర్వర్తించడానికి తన ప్రయత్నం తాను చేస్తూ మోక్షం కలగాలని మాత్రమే కోరతాడు. కోరికలవలన దుఃఖమే మిగులుతుంది అన్నది అతడి నమ్మకం.

మనిషి మనసు జరిగిపోయిన విషయాల్ని తల్చుకుంటూ వ్యాకులపడి రాగద్వేషాల్ని పొందుతుంది. జరగబోయేదాన్ని ఊహించుకుంటూ భయపడుతూ ఉంటుంది.

వర్తమానంలో మాత్రం నిలబడదు. భూతకాలంలో అనేకమైన సంఘటనలు జరిగి ఉంటాయి. వాటిని తల్చుకుంటే అశాంతి మిగులుతుంది.

అన్నీ భగవంతుని సంకల్పమే! భవిష్యత్తుని భగవంతుడే చూసుకుంటాడు అనుకుంటేనే వర్తమానంలో నిశ్చింత దొరుకుతుంది.

ధర్మపూర్వకంగా నడుచుకుంటే అన్నీ భగవంతుడే చూస్తాడు. కోరికలు తీర్చుకుంటూ జీవిద్దామని అనుకోవడం వట్టి భ్రమ!

ఒక రోజు అక్బరు సభలో కూర్చుని ఎవర్నైనా ఒక కథ చెప్పమన్నాడు. పెద్ద కథ చెప్పిన వాళ్లకి అగ్రహారం కూడా దానంగా ఇస్తాను! అన్నాడు.

చాలామంది ప్రయత్నించి విఫలమయ్యారు. బీర్బల్ వచ్చి కథ మొదలుపెట్టాడు.

“అనగా అనగా ఒక అరణ్యం ఉంది. దానిలో ఒక పెద్దమర్రిచెట్టు ఉంది. దానికి అనేక కొమ్మలూ, ఆకులూ ఉన్నాయి. ఒక్కొక్క ఆకు మీద ఒక పక్షి కూర్చుని ఉంది.

సాయంత్రం అవగానే ఒక ఆకుమీదనుంచి ఒక పక్షి తుర్రుమని ఎగిరిపోయింది. మరో ఆకుమీదనుంచి మరో పక్షి ఎగిరిపోయింది. మరో పక్షి తుర్రు...!” ఇలా తుర్రులతో గడపుతున్నాడు కానీ, కథ మాత్రం ముందుకు సాగటంలేదు.

రాజుకి విసుగొచ్చింది. “కథ ముందుకు నడపవయ్యా!” అన్నాడు.

# చిత్తమే శత్రువు

మనిషి విద్వాంసుడైనా అహంకారం కలిగి ఉంటే, చేసే కర్మలు కూడా అహంకార పూరితంగానే ఉంటాయి. ఆ కర్మల ప్రకారమే భోగాలు కూడా అనుభవిస్తాడు.

దేహాన్ని వదిలి దేహి పోయాక ఆ దేహాన్ని తోడేళ్లు, నక్కలు పీక్కుని తింటాయి. అజ్ఞానం పెరిగితే జననమరణాల ప్రవాహం పెరుగుతుంది.

మోక్షం మాత్రం జ్ఞానంవల్లనే కలుగుతుంది. అందుకే మనిషి భక్తితో భగవంతుడిని ఆశ్రయించడం కోసం జ్ఞానాన్ని కలిగి ఉండాలి.

**చిక్కడు వ్రతముల గ్రతువుల। చిక్కడు దానముల శౌచశీల తపములన్।**

**చిక్కడు యుక్తిని భక్తిని చిక్కిన। క్రియ నచ్యుతుండు సిద్ధము సుండీ॥**

వ్రతాలు, క్రతువులు, దానము, శౌచము, శీలము, తపము మొదలైన వాటితో భగవంతుడు చిక్కడు. గొప్ప భక్తి గాని, బ్రాహ్మణత్వంగాని, పరమ శాంత స్వభావంగాని, భగవంతుడిని మెప్పించలేవు.

ఒక్క శ్రేష్టమైన భక్తి మాత్రమే భగవంతుడిని మెప్పించగలదు.

భగవధ్యానంలో మైమరిచిన కొడుకుని చూసి ఒక్క క్షణం ఆశ్చర్యంతో నిలబడిపోయి "పరమ శాంతగుణం కలవాడు, పరిపక్వమైన జ్ఞానం కలవాడు, అజ్ఞానమనే అడవిని కాల్చివేయగల సమర్థుడు, భగవచ్ఛింతన అనే అమృతాన్ని ఆస్వాదిస్తున్నవాడు ఇతడు తన కొడుకా?" అనుకున్నాడు హిరణ్యకశిపుడు.

అంతలోనే తన నిజస్వభావం గుర్తుకొచ్చి "దుర్మార్గుడా! నువ్వు నా కడుపున చెడబుట్టావురా!" అంటాడు.

ఎంతటి అహంకారి అయినా ఒక్క నిముషం అసలైన భక్తి కలిగినవాడు ఏ విధంగా ఉంటాడో చూసాడు హిరణ్యకశిపుడు. సజ్జన సాంగత్యం ఎటువంటి వాడినైనా భక్తిమార్గంవైపు మళ్లిస్తుంది.

"గర్వంతో విర్రవీగుతూ భగవన్నామం చేస్తూ మన కులాచారాన్ని మంట కలిపావు. కులద్రోహివి. ప్రపంచంలో నేనే బలవంతుడిని, ఎంతో మందిని నా బలంతో జయించాను. ప్రజలందరు నా కనుసైగతోనే నడుస్తున్నారు.

నువ్వు ఎవరి బలం చూసుకుని విర్రవీగుతున్నావు?" అని ప్రశ్నిస్తే...ప్రహ్లాదుడు చాలా చక్కగా చెప్తాడు

# ప్రకృతి - పురుషుడు

మనము ప్రకృతిని చెట్లు చేమలు నదులు పర్వతాలు పువ్వులు అంటూ చూసి ఆనందిస్తాము. ఈ ప్రకృతికి ఇంత అందము, ప్రకాశము ఇచ్చినవాడు ఎవరు అంటే పరమాత్మ.

**అనాదిరాత్మా పురుషో నిర్గుణః ప్రకృతే పరః ।**
**ప్రత్యగ్ధామా స్వయంజ్యోతిర్విశ్వం యేన సమన్వితమ్ ॥**

ప్రకృతికంటే ఇతరమై స్వయంగా ప్రకాశిస్తున్నవాడు పరమాత్మ. దీపం స్వయంగా ప్రకాశిస్తూ దాని చుట్టూ ఉన్న వస్తువుల్ని కూడా ప్రకాశించేలా చేస్తుంది.

అలాగే పరమాత్మ స్వయంగా తను ప్రకాశిస్తూ సమస్త విశ్వాన్ని ప్రకాశింప చేస్తాడు.

సర్వవ్యాపకుడైన పరమాత్ముడు తన సంకల్పంతో మాయాశక్తిని లీలగా స్వీకరించాడు. మాయ జడమైంది. పరమాత్మ స్వీకరించడంవల్ల అది చైతన్యాన్ని పొందింది.

ప్రకృతి సూక్ష్మమైంది, భగవత్సంబంధమైంది, త్రిగుణాత్మకమైంది. భగవంతుడు ఈ ప్రకృతిద్వారా విశ్వనిర్మాణం మొదలైన కార్యక్రమాలు చేశాడు.

సత్త్వము మొదలైన గుణాలద్వారా ప్రకృతి వివిధ ప్రాణుల్ని సృష్టించి, వాటి స్వభావాన్ని బట్టి అనేక విధాలైన భోగాలు సమకూర్చాడు.

ఆ భోగాల్ని చూసి ప్రాణులన్నీ అటువైపు ఆకర్షింపబడి తమ అసలు స్వభావాన్ని మర్చిపోతున్నారు.

**ఏవం పరాభిధ్యానేన కర్తృత్వం ప్రకృతేః పుమాన్।**
**కర్మసు క్రియామాణేషు గుణైరాత్మని మన్యతే ॥**

ఆత్మకాకుండా వేరుగా ఉన్న ప్రకృతిని తన స్వరూపంగా భావిస్తున్నాడు జీవుడు. అందువల్ల ప్రకృతి యొక్క గుణాలద్వారా చేయబడుతున్న కర్మలన్నీ తనే చేస్తున్నానని అనుకుంటున్నాడు.

అలా అనుకోవడంవల్ల తననే కర్తగా భావిస్తున్నాడు. జీవుడు స్వయంగా దేనికీ కర్తకాడు. స్వతంత్రుడు, సాక్షీభూతుడు, ఆనందస్వరూపుడు.

కాని, తనే కర్తగా భావించి చేస్తున్న పనులకి అనుగుణంగా ఫలితాన్ని పొందుతున్నాడు. తగిన విధంగా జననమరణరూప చక్రంలో బంధించబడుతున్నాడు.

# భక్తిసంస్కారము

మనిషి తన శరీరానికి, బట్టలకి, భోగవస్తువులకి ప్రాధాన్యత ఇస్తాడు. మరణించాక ఎవరికయినా తమ కూడా వచ్చేది మనసుద్ధి ! దానికి మాత్రం ప్రాధాన్యత ఇవ్వడు.

తరువాత జన్మకు .. కూడా వచ్చేది సంస్కారం. దానిలో ఉన్న 'క' తీసేస్తే మిగిలేది సంసారం.

మళ్లీ దాన్నే వెంట తెచ్చుకుని బాధల్ని అనుభవిస్తున్నారు. సంస్కారానికి ప్రాధాన్యత ఇవ్వట్లేదు కాబట్టే ఇన్ని బాధలు.

పరీక్షిత్తు మహారాజుని శుకుడు అడిగాడుట..."రాజా! నీకు దేవతల దగ్గరున్న అమృతం కావాలా...పురాణ శ్రవణము అనే అమృతం కావాలా !" అని.

దానికి పరీక్షిత్తు "స్వామీ! దేవతల దగ్గరున్న అమృతం తాగితే భోగాలు కలుగుతాయి. వాటిని అనుభవిస్తూ పోతే చేసిన పుణ్యం కరిగిపోయి మళ్లీ యథాస్థితి కలుగుతుంది.

కాబట్టి, చేసిన పాపమే కాకుండా, పాపం చెయ్యాలన్న బుద్ధికూడా పోయి మోక్షాన్ని ప్రసాదించే పురాణ శ్రవణమే కావాలి" అన్నాడుట.

పరీక్షిత్తు పురాణ శ్రవణానికి కూర్చోగానే దేవతలు, మహర్షులు సనత్కుమారుల వంటి బ్రహ్మర్షులు, పురాణం వినాలనుకున్న ప్రతి వారూ అక్కడికి చేరిపోయారు.

ఎందుకంటే, అది భగవంతుడిని గురించి తెలుసుకోవడానికి ఒక మార్గం. మరణం సమీపించింది అని తెలిశాక మిగిలిన రోజుల్ని భగన్నామ స్మరణతో చరితార్థం చేసుకుంటారు పుణ్యపురుషులు.

దుర్మార్గుల ఆలోచనలు మరణసమయంలో కూడా దుర్మార్గంగానే ఉంటాయి. ఉదాహరణకి: మహాభారత యుద్ధంలో కౌరవులు అందరూ నాశనమయి పోయాక దుర్యోధనుడు ఒక్కడే మడుగులో దాక్కున్నాడు.

భీముడు అతణ్ణి తిరిగి యుద్ధానికి పిలిచి తొడలు విరక్కొడతాడు.

లేవలేని స్థితిలో ఉన్న అతణ్ణి చూడ్డానికి అశ్వత్థామ వెడతాడు. ఎంతటి భోగాలు అనుభవించాడు...ఇప్పుడు ఈ ధూళిలో పడి లేవలేక పోతున్నాడు! అని

# భక్తిబంధము

సామాన్యులు, మహాత్ములు పుట్టే విధానం ఒకే విధంగా ఉంటుంది. కానీ మరణకాలంలో చాలా వ్యత్యాసం ఉంటుంది.

ప్రపంచంలోకి అడుగుపెట్టేప్పుడు జీవి ఏడుస్తాడు...ప్రపంచం నవ్వుతుంది. పోయేప్పుడు జీవి నవ్వుతూ ప్రపంచాన్ని ఏడిపించాలి.

జీవితకాలంలో సత్కార్యాలు చేసినప్పుడే అది జరుగుతుంది.

మంచి మనిషిగా పేరు తెచ్చుకుంటే పోయాడని కుటుంబసభ్యులు, స్నేహితులు, బంధువులు అందరూ బాధపడతారు.

దుర్మార్గుడిగా పేరు తెచ్చుకుంటే పోయాడని వాళ్లందరితోపాటు సమాజం కూడా ఆనందపడుతుంది.

తనను తాను భగవంతుడికి అర్పించుకుని ఆయన ఆదేశానుసారం కష్టసుఖాల్ని సమభావంతో స్వీకరిస్తూ జీవించేవాళ్లకి భగవంతుడే స్నేహితుడు, బంధువు, సోదరుడు కూడా అవుతాడు.

వాళ్ల మధ్య వియోగం కూడా బాధాకరంగానే ఉంటుంది. భారతయుద్ధం ముగిసి, పాండవుల కష్టాలన్నీ తీరిపోయాక భగవంతుడైన శ్రీకృష్ణుడు బయలుదేరుతుంటే...సాగనంపుతూ ధర్మరాజు స్వామీ!

**మాగాయిత్యప మంగళం** పోవద్దంటే అపమంగళం అవుతుంది.

**వ్రజ ఇతి స్నేహేన హీనం వచః** పోయిరమ్మంటే స్నేహ రహితమైన మాట అవుతుంది.

"ఏ విధంగా చెప్పాలో తెలియట్లేదు. త్రైలోక్యనాథా! మమ్మల్ని అప్పుడప్పుడయినా జ్ఞాపకం చేసుకుంటూ ఉండు!" అంటాడు.

భక్తుణ్ణి వదిలి వెళ్లాలంటే భగవంతుడికి కూడా అంతే బాధ కలుగుతుంది.

"ధర్మరాజా! **యాస్యామీతి** పోయి వస్తాను..అంటే వియోగ వాక్కుని నువ్వు భరించలేవు.

ఉండడమా...వెళ్లడమా అనే విషయానికి పరిష్కారం లేదు. ఎందుకంటే, అది నిర్ణయించగలిగిన విషయం కాదు.

**భూయోప్యాగమనం భవేన్నహి భవేత్** తిరిగిరావడం జరుగుతుందో లేదో తెలియదు.

మళ్లీ నన్ను దర్శించుకునే సమయం వరకు నన్ను స్మరిస్తూనే ఉండు!" అంటాడు శ్రీకృష్ణుడు.

భక్తుడికీ...భగవంతుడికీ మధ్య కలిగిన బంధమే కాదు, ప్రేమ కూడా అంతే బలంగా ఉంటుంది.

# భక్తిరుచి

ధర్మకార్యాలు నిర్వర్తిస్తే సరిపోదు. భగవంతుడు అనేక రూపాల్లో ఆవిర్భవించి మనుషులకు మేలు చేసిన కథలెన్నో ఉన్నాయి.

వీటిని తెలుసుకుని పదిమందికి చెప్పి అందరిలో భగవద్భక్తిని పెంపొందించాలి.

అది కూడా భగవంతుని నామాన్ని స్తుతిస్తూ చెయ్యగలగాలి. భక్తి మహిమ తెలియాలంటే భక్తిరస ప్రధానమైన గ్రంథాలను ముందు తను చదవాలి. తరువాత వాటిని ఇతరులకి వినిపించాలి.

మంత్రాన్ని జపించేప్పుడు ఏకాగ్రత చాలా అవసరం. జపమాల ఇన్నిసార్లు తిప్పాలి అనే నియమం పెట్టుకోకూడదు.

అలా పెట్టుకుంటే జపం మొదలుపెట్టిన దగ్గర్నుంచీ చేతితో పట్టుకుని తిప్పుతున్న తావళంలో ఎక్కడ్నుంచి మొదలుపెట్టామో ఆ పెద్ద పూసకోసం వెతుక్కోడమే సరిపోతుంది.

**వ్యగ్ర చిత్తో హతో జపః** వ్యగ్రత కలిగినప్పుడు జపం చేస్తే ఫలితం ఉండదు. అనుకూల సమయం ఎంత ఉందో... ఎంతసేపు వేరే ఆలోచన లేకుండా చెయ్య గలుగుతామో... అంతే చెయ్యడం ఉత్తమమైన పద్ధతి.

ఎంతసేపు జపం చేసినా మన చిత్తం భగవంతుడి మీద నిలిచిన సమయమే లెక్కలోకి వస్తుంది.

మిగిలిన సమయమంతా జపమాల తిప్పడానికి, ఆలోచనలని అరికట్టడానికి పడిన వృథా ప్రయాసే అవుతుంది.

గ్రంథ పారాయణ కూడా అదే విధంగా జరగాలి. ఎన్ని అధ్యాయాలు చదవాలో ముందుగా అనుకోవాలి.

మొదలు పెట్టిన రెండునిముషాల నుంచి ఇంకా ఎన్ని పుటలు ఉన్నాయి...? అని పుటలు వెనుకకి తిప్పి చూడడం మొదలుపెట్టకూడదు.

అలా చెయ్యడం సరయిన పద్ధతి కాదు. అర్థం కానప్పుడు వెనుకకి వెళ్లి పుటలు తిప్పి మళ్లీ చదవవచ్చు.

కాని, ఎన్ని పుటలు చదివామా అనే లెక్క కోసం మళ్లీ పుటలు వెనుకకి తిప్పకూడదు.

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Atma+Gnanamu

* * *